


## ముల్కనూరు సహకార సంఘం నూతన పాలకవర్గం ఎన్నికలు ఏకగ్రీవం

**అధ్యక్షుడిగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గజ్జి వీరయ్య**




# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

## వరంగల్

మంగళవారం 01-07-2025 పేజీలు : 6


### ధనిక రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్న

# ఘనత బిఆర్ఎస్‌ది

- ఇందిరమ్మ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వం
- రాయపర్తి లో 14.17 కోట్ల రూపాయలతో గోదామ్ కు శంకుస్థాపన
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, జూన్ 30 ప్రజా జ్యోతిః**

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ%లో కేసీఆర్ దోచుకొని దాచుకున్నారనీ జిల్లా ఇంచార్జీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో 14.17 కోట్ల రూపాయలతో నిర్మించిన 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం పనులను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సతేశారదా దేవి,వరంగల్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు.

దేశంలో ఎక్కడలేని ఇందిరమ్మ విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తీలు కట్టుకుంటూ, మరోవైపు సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామన్నారు.

మిగతా 6లో...







# గురుకులంలో విద్యార్థి ఆత్మహత్య..

- గురుకులంలో విషాదఛాయలు
- పకడ్బందీగా దర్యాప్తు నిర్వహిస్తున్నాం - పరకాల ఏసిపి సతీష్ బాబు

**పరకాల, జూన్ 30, (ప్రజా జ్యోతి):**

పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో సోమవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏకు శ్రీవాణి (15) బాత్రూంలో చున్నీతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న హాస్టల్ సిబ్బంది వెంటనే శ్రీవాణిని పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ సంఘటనతో విద్యార్థినులలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పాఠశాలలో విద్యార్థిని బంధువులు మధ్యాహ్నం ఆందోళన నిర్వహించి హాస్టల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. విద్యార్థి మృతిపై పలు అనుమానలు వ్యక్తం చేసిన బంధువులు పరకాల ఎసిపి కుటుంబ సభ్యులను ఆడిన ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో కొంత సద్దుమణిగింది. మధ్యాహ్నం నుండి గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయులతో పరకాల ఏసీపీ సతీష్ బాబు, సిఐ క్రాంతికుమార్ విద్యార్థి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

**పకడ్బందీగా దర్యాప్తు నిర్వహిస్తాం..**

**పరకాల ఏసిపి సతీష్ బాబు.**

మల్లక్కపేట గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థి పై వారికి కుటుంబ సభ్యులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు అడిగిన ప్రతి విషయాన్ని వారికి వివరించడం జరిగింది. వారు ఎవరిపైన అనుమానం వ్యక్తం చేస్తే దానిపై దర్యాప్తు నిర్వహించి విద్యార్థికి న్యాయం జరిగే విధంగా చూస్తామని పేర్కొన్నారు.






## ఈసీజీ పై డాక్టర్లకు అవగాహన

**- వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహణ**




**వరంగల్ సిటీ, జూన్30(ప్రజాజ్యోతి):** మెడికవర్ హాస్పిటల్ వరంగల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మరియు తెలంగాణ ఏపీఐ(అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియా)తో కలిసి సోమవారం నగరంలోని పాపడం బ్లూ హోటల్‌లో ఈసీజీ వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో సుమారుగా 110 మంది డాక్టర్లు పాల్గొనగా, గుండె సంబంధిత పరీక్షలలో ఒక ముఖ్యమైన పరీక్ష అయిన ఈసీజీ (ఎలక్ట్రో కార్డియోగ్రామ్) గురించి వివరించారు. ముఖ్య అతిథులుగా మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా. షఫీ పాలగిరి, డా.శ్రవణ్ కుమార్, డా. వి. చంద్రశేఖర్, డా. భగీరత్, డా. మల్లికార్జున్, డా. రామకృష్ణ మరియు డా. దినేష్ ప్రసంగించారు. వారు ఈసీజీ పరీక్ష ప్రాముఖ్యత, వినియోగం మరియు గుండె జబ్బుల నిర్ధారణలో దీని పాత్రపై విశ్లేషణాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ సూపరిండెంట్ వినోద్ గారు, ఎంజీఎం హరినాథ్, మరియు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కోటగిరి



**టేకుమట్ల జూన్ 30 ప్రజాజ్యోతి న్యూస్:** భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాసగాని రమేష్ తల్లి కాసగాని రాధమ్మ మృతి చెందగా సోమవారం టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**-ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిగా చేయాలి ఆదేశం**

**-వివిధ అభివృద్ధి పనులను పరిశీలన చేశారు**

**రాయపర్తి జూన్ 30 ప్రజా జ్యోతి:**రాయపర్తి మండలంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సోమవారం వివిధ అభివృద్ధి పనులపై పరిశీలన చేసినారు. మండలంలోని గ్రామాలలో ప్రగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించినారు, అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు మంజూరి అయినా వివిధ పనులను పరిశీలించినారు.



తిరుమలాయపల్లి గ్రామంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక సందర్శన చేసి పిల్లలకు పెట్టాల్సిన మెనూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు పలు సూచనలు చేసినారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలధికారి రామ్ రెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కౌసల్యాదేవి, ఇందిరమ్మ హౌసింగ్ డీఈ గణేష్, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జి.కిషన్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ కవిత, ఏపీఓ, ఈసీ,టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు, కస్తూర్బా నందు టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండా మురళి వ్యాఖ్యలను ఈసీ సుమోటోగా స్వీకరించాలి



**వరంగల్ సిటీ,జూన్ 30(ప్రజాజ్యోతి):** గత అసెంబ్లీ ఎన్నికల్లో రూ.70 కోట్లు ఖర్చు చేసి తన సతీమణి కొండా సురేఖను గెలిపించానని భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని ఎన్నికల కమిషన్ కొండ సురేఖ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆదివారం వరంగల్లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న కొండా మురళీధర్ రావు తన భార్య కొండా సురేఖ గెలుపు కొరకు 16 ఎకరాలు భూమి అమ్మి 70 కోట్లు ఖర్చు చేశానని సమావేశంలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. 2023 ఎన్నికల అఫిడవిట్లో తన పేరు మీద ఒక ఎకరం, తన భర్త కొండా మురళి పేరున 13.31 ఎకరాలు ఉన్నాయని వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రస్తుత రాష్ట్ర మంత్రి కొండ సురేఖ పొందుపరిచారని, కొండా మురళి 2025జూన్ 28న ఆదివారం వరంగల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడినప్పుడు ప్రస్తుతం తనకు 500 ఎకరాల భూమి ఉందని 16 ఎకరాలమ్మి రూ. 70 కోట్లు ఖర్చు చేశానని చెప్పారని గుర్తు చేశారు. కొండా మురళి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు సమర్పిస్తానని చెప్పారు. ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి సురేఖ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతామన్నారు. అడ్డదారిలో వరంగల్ తూర్పు నుంచి గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కొండ సురేఖ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**రాయపర్తి, జూన్ 30,ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎననందుల శ్యామ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అమరవీరుల స్తూపం వద్ద శాంతియుత దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించినందుకె ఓటమి చవి చూసిందనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు ఒక్కొక్కరికి ఇంటి స్థలం తో పాటు, జార?ఎడ్ తరహాలో 25000 రూపాయల పెన్షన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.గత రెండున్నర సంవత్సరం నుంచి నానావిధ పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం ద్వారానే నేడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతియుత దీక్షలు చేపట్టడం జరిగిందనీ అన్నారు.ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లాల కన్వీనర్ మందాటి సుదర్శన్ రెడ్డి,



ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్,ఉపాధ్యక్షులు అపావత్ పంతులు నాయక్,ఎండి గుంశావళి,సహాయ కార్యదర్శి తేజ,సంతోష్ నాయక్,ముత్యం రవి,మునావత్ బికు నాయక్,మునావత్ సెవిలాల్,మునావత్ లక్ష్మణ్,ఎండి నయీమ్, చిన్నాల యాకయ్య,చిర్ర ఎల్లయ్య,దురిశెట్టి కొమురయ్య,బోడ పట్ల నారాయణ, మాలోత్ దేవేందర్, బానోతు శ్రీను నాయక్, గుగులోత్ చందు,తేజావత్ రవీందర్, మునావత్ వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శంభునిపేటలో పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలి



**వరంగల్ సిటీ, జూన్30(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని రంగశాయిపేట మరియు శంభునిపేట సర్కిల్ లో పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని రంగశాయిపేట కు చెందిన శంకేశి కిషోర్ సోమవారం బల్దియా ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. నిత్యం జనాలతో రద్దీగా ఉండే శంభునిపేట సర్కిల్ లో కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, బట్టల షాపులు, హోటల్లు, బేకరీలు, దవాఖాన వంటి అనేక రకాలైన వ్యాపార సముదాయాలు ఉన్నాయి. అలాగే ఆటో అడ్డా, పాఠశాల, కళాశాల, ఆర్టీసీ బస్సులు ఆపే ప్రాంతం, నిత్యం వేల సంఖ్యలో ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. చేస్తారు. ఈ సర్కిల్ ని ఆనుకొని ఉన్న చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఈ సర్కిల్లో ఉన్న దుకాణాలలో కొనుగోలు చేస్తుంటారు. కానీ నిత్యం జనంతో ఉండే ఈ సర్కిల్లో ఒక సులభ్ కాంప్లెక్స్/పబ్లిక్ టాయిలెట్స్ లేక పోవడం బాధాకరం. ఉదయాన్నే ఈ సర్కిల్ కు చేరుకునే ప్రజలు, అత్యవసర పరిస్థితిలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వీలు లేక నరకం అనుభవిస్తున్నారు. ఎక్కడికి వెళ్ళాలో, ఏం చేయాలో తెలియక, తిరిగి ఇంటికి వెళ్ళలేక అయోమయంలో ఉండిపోతున్నారు. వృద్ధుల పరిస్థితి అయితే వర్ణాతీతం. మరీ ముఖ్యంగా విద్యార్థినీలు, మహిళలు ఏం చేయాలో అర్థం కాక మనోవేదనకు గురి అవుతున్నారు. ఈ యొక్క సర్కిల్లో ఒక "సులభ్ కాంప్లెక్స్" నిర్మాణం కోసమని గతంలో కూడా గౌరవ అధికారులను అభ్యర్థించడం జరిగింది. కానీ, రోడ్డుకు ఏదైనా ఒక వైపు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తే, ఎవరు సహకరించడం లేదని, రోడ్డుకు ఇరువైపులా ప్రైవేట్ వ్యక్తులకు చెందిన స్వంత భూమి ఉందని తెలియజేసారు. ఆ తర్వాత ఈ సర్కిల్లో ఎటువంటి చర్యలు తీసుకోలేదు.వరంగల్లో విరివిగా సులభ్ కాంప్లెక్సుల నిర్మాణం చేపట్టినప్పుడు, ముఖ్యంగా ఈ రంగశాయిపేట-శంభునిపేట సర్కిల్లో అవసరం ఉంటే, ఖిలావరంగల్ పెట్రోల్ పంపు ఏరియాలో నిర్మించారు. అదే సర్కిల్లో అప్పటికే ఒక సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసి, ఉపయోగంలో ఉంది. మరొకటి, ఈ సర్కిల్ కి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న రంగశాయిపేట వాటర్ ట్యాంకు పరిసరాల్లో నిర్మించారు. కానీ, ఈ ప్రాంతం నుండి దూరం ఉండడంతో దానిని జనం ఉపయోగించుకోలేక, నిరుపయోగంగా ఉండిపోయింది. సమయంతో సంబంధం లేకుండా సాగిపోతున్న ఈ తరుణంలో, ప్రజలు అత్యవసర కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఈ ప్రాంతంలో ఒక సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం తప్పనిసరి. సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రోడ్డుకు ఇరువైపులా వీలు లేనందున, డివైడర్ మధ్యలో సులభ్ కాంప్లెక్సుని నిర్మించి, రోడ్డు మీద జీబ్రా క్రాసింగులు వేయించి, సులభ్ కాంప్లెక్స్ ని గుర్తించేలా సూచిక బోర్డులనుఏర్పాటు చేయించి, ప్రజలు అత్యవసర కాలకృత్యాలను తీర్చుకునేలా చేయాలని కోరారు.

# జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

**- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక**

**- పత్రికల ఎంప్యానల్ మెంట్ వెంటనే చేపట్టాలి**

**- తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**



**హనుమకొండ, జూన్ 30(ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలలో నాలుగవ స్తంభం లాంటి జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దాడులు పునరావృతం అవుతున్నాయని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడుల నిరోధానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించే అమలు చేయడం వల్ల దాడులను నివారించవచ్చునని సూచించారు. ప్రభుత్వం ఎప్పటి కప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు, చానల్స్ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎం ప్యానల్ ఎంపానెల్ మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తి గత ప్రయోజనాలకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు. అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**హన్మకొండ జిల్లా కమిటీ :** జిల్లా అధ్యక్షుడిగా ముత్తోజు రాము, ప్రధాన కార్యదర్శిగా దొరి హరికృష్ణ , కోశాధికారిగా గణపనేని చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులుగా పబ్బు రాజ్ కుమార్, ఆర్.అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులు దాడి బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంద సదానందం, బెల్లంపల్లి చరణ్ ,ఈసీ మెంబర్లుగా గోక శ్రవణ్, పొన్నాల సురేష్ లు ఎన్నికయ్యారు.

# "కన్నతల్లి పై పెట్రోల్ పోసి నిప్పంటించిన కొడుకు" అరెస్ట్..రిమాండ్ కు తరలింపు

**-పెట్రోల్ పోస్తుండగా వద్దు కొడుకా..అని బతిమిలాడిన పెట్రోల్ చల్లి అగ్గిపెట్టను వెలిగించి అంటించిన కన్న కొడుకు**



**సంగెం,జూన్30(ప్రజాజ్యోతి):** కన్నతల్లి పై పెట్రోల్ పోసి నిప్పంటించిన కొడుకు ముత్తినేని సతీష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు మామునూరు సిఐ రాజగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం..సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని సతీష్ తండ్రి సాంబయ్య వయసు 35 సంవత్సరాలు కులం పేరిక వృత్తి ప్రైవేట్ జాబు ఇతని తల్లి ముత్తినేని వినోద భర్త సాంబయ్య వయసు 60 సంవత్సరాలు కులము పేరిక పెట్రోల్ పోసి నిప్పంటించి గోడ దూకి పారిపోయాడని...కాగా అదే రోజు స్థానిక పోలీసులు సుమారు మూడు గంటల 30 నిమిషాలకు సంగెం పోలీస్ స్టేషన్ నుండి పెట్రోలింగ్ నిమిత్తం బయలుదేరి చింతలపల్లి రైల్వే గేటు దగ్గరకి వెళ్లేసరికి పోలీస్లను చూసి ముత్తినేని సతీష్ పారిపోతుండగా..పోలీసు వారు వెంబడించి పట్టుకొని విచారించగా 27/06/2025 రోజున రాత్రి 11 గంటల సమయంలో అతడు కిరాయికి ఉంటున్న గీసుకొండ మండలంలోని గంగాదేవిపల్లి గ్రామం ఇంటి నుండి బండి పైన వచ్చి సంగెం మండల కేంద్రసంలో ఉన్న శ్రీ శివ శంకర పెట్రోల్ బంకులో అతనితో పాటు తెచ్చుకున్న ప్లాస్టిక్ బాటిల్ లో 110 రూపాయల పెట్రోల్ కొట్టించుకొని అతని అమ్మానాన్న ఉంటున్న కుంటపల్లి గ్రామంలో ఉంటున్న ఇంటికి వచ్చి 28/6/2025 రోజున అర్ధరాత్రి 1:00 గంటకు గోడ దూకి వెళ్లి ఇంటి బయట రేకుల క్రింద పడుకున్న వాళ్ళ అమ్మ వినోదను నువ్వు చస్తేనే నాకు డబ్బులు భూమి వస్తాయి అంటూ..ఆమె పై పెట్రోల్ పోస్తుండగా ఆమె వద్దు కొడకా అంటూ..బ్రతిమిలాడిన వినకుండా పెట్రోల్ చల్లి అతని చేతిలో ఉన్న అగ్గిపెట్టను వెలిగించి అంటించినాడు.ఆమె అరుస్తుండగా పక్కనే మంచంలో పడుకున్నా అతని తండ్రి సాంబయ్య లేచేసరికి నిందితుడు గోడదూకిపారిపోయినాడని తెలిపారు.ముత్తినేని వినోద భర్త సాంబయ్య చుట్టుపక్కల వారిని లేపి అంబులెన్స్ లో బాధితురాలని స్థానిక ఎం.జీఎం.ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినారని తెలిపాటు.నిందితుడు సతీష్ తన తల్లి వినోద మా అక్కకే డబ్బులు పెడుతున్నదని,భావించి టెక్స్టైల్ పార్కులో వారికి ఉన్న 5 ఎకరాలలో 4 ఎకరాలు పోగా దానికి పరిహారంగా 40 లక్షల రూపాయలు రాగ అందులో నుండి 30 లక్షలలో నిందితుడు సతీష్ కి రెండున్నర ఎకరాల భూమి కొన్నివ్వగా..మిగిలిన డబ్బులు మిగిలిన ఆస్తుల విషయములో గొడవలు కాగా ఎక్కడ ఆస్తులు తన కూతురికే ఇస్తదో అని భావించి ఆమె పై కక్ష పెంచుకొని ఆమెను ఎలాగైనా చంపాలనె ఉద్దేశంతో పెట్రోల్ పోసి నిప్పు అంటించినాడని,తమ విచారణలో వెల్లడైందని ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు మామునూరు సిఐ రాజగోపాల్,స్థానిక ఎస్సై ఎల్.నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఖాసిం,శంకర్,తదితరులు ఉన్నారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో జ్ఞానేశ్వర్



**రాయపర్తి, జూన్ 30 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీస్ ప్రైవేటు పాఠశాలను సోమవారం వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ ందర్భంగాపాఠశాలలోనిపలురికార్డులను,తరగతి గదులను,పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు ప్రమాదాల నుండి రైతులను కాపాడాలి

**-లూజుగా ఉన్న తీగల కాడ మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలి..**

**-అఖిల భారత రైతు సంఘం ఏఐకేఎఫ్ మండల కన్వీనర్ గోనే రామచందర్**



**సంగెం,జూన్30(ప్రజాజ్యోతి):** కరెంటు సమస్యల మీద రైతులను కాపాడాలని వైర్లు లూజుగా ఉన్న అక్కడ కొత్త పోల్ లు ఏర్పాటు చేసి ఆ ప్రమాదం నుండి రైతులు కాపాడాలని సోమవారం రోజున ఏఈ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గోనె రామచందర్ మాట్లాడుతూ..కరెంటు లూసు తీగల ఉన్న కాడ వెంటనే ఫోల్లు ఏర్పాటు చేసి రైతులను ఆ ప్రమాదం నుండి కాపాడాలని ఒక రైతులకే కాకుండా పశువులకు కూడా ప్రమాదకరంగా ఉండదని ఎక్కడైతే వ్యవసాయంలో కూడా చాలా కిందికి తీగలున్నాయో అక్కడ కొత్త ఫోల్లు ఏర్పాటు చేసి రైతులకు విద్యుత్తు అంతరాయం లేకుండా అందించాలని అదేవిధంగా ట్రాన్స్ఫార్ల పై మరమ్మతులు చేయించాలని విద్యుత్ కు అంతరాయం లేకుండా రైతులకు అందించడంలో విద్యుత్ అధికారులు ముందుండాలని రైతులకు ఎల్లవేళలా విద్యుత్ విద్యుత్తు అందించే అధికారులు కూడా వాళ్ళ ప్రాణాలు కరెంటుకు ప్రమాదం అవుతున్నాయి కరెంటు అధికారులు వరకు చేస్తున్న సమయంలో ఆ పనికి సంబంధించిన పరికరములను అందుబాటులో ఉంచాలని ఆ ప్రమాదాల నుండి విద్యుత్ అధికారులను కాపాడాలని దేశానికి అన్నం పెట్టే రైతే ఎంతో రైతులకు కరెంటు అందించే విద్యుత్ అధికారుల ప్రాణాలు కూడా అంతే ముఖ్యం కాబట్టి వీటన్నిటికీ కారణం ఎక్కడైతే లూస్ అయితే ఉన్నాయో అక్కడ కొత్త ఫోన్లు ఏర్పాటు చేసి రైతన్న కాపాడి అదేవిధంగా విద్యుత్ అధికారులు పనిచేస్తున్న క్రమంలో ఆపరికరాలను అందుబాటులో ఉంచి వాళ్లకు ఉపయోగపడేటట్టుఉంచాలనికోరారు.ఈకార్యక్రమంలోరౌతుశ్రీనివాస్,ఎల్ల స్వామి,సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదాపురం పాఠశాల టాప్ లో ఉంది: డీఈవో భోజన్న



**దేవరుప్పుల జూన్ 30, (ప్రజాజ్యోతి):**-విద్యార్థులు అనూహ్యంగా పెరిగిన పాఠశాలల్లో దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామ పాఠశాల టాప్ లో ఉందని డీఈవో భోజన్న అన్నారు. గ్రామ ఎంపీపీఎస్ పాఠశాలకు దాత బిల్లా రమేష్ 4 కంప్యూటర్ లు ఇప్పించగా.. సోమవారం ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. గత సంవత్సరం 29 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల కాస్త 2025-26 సంవత్సరానికి గాను సుమారు 90 అయినందుకు డిఈఓ అభినందించారు. విద్యార్థులు అత్యధికంగా పెరిగిన దాంట్లో ఇది టాప్ లో ఉందని వారు అన్నారు. దీన్ని అభినందిస్తూ.. పాఠశాలకు కావాల్సిన అదనపు టీచర్, రెండు గదులు, వాల్ పెయింటింగ్స్, బెంచెస్ తదితర వసతులను కేటాయిస్తామని డీఈవో తెలిపారు. కాగా పాఠశాలలో విద్యార్థులు పెరగడానికి సహకరించిన గ్రామ యూత్ వర్రె సతీష్, పేరపు నరేష్, లకావత్ యాకు లను శాలువాతో సత్కరించి అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. డిసిఈబి చైర్మన్ జి.చంద్రబాబు, ఎంఈఓ కళావతి, కోల్కొండ కాంప్లెక్స్ హెచ్ఎం పి.వెంకన్న, ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత, జెడ్పిహెచ్ఎస్ మాదాపురం హెచ్ఎం వి.రమేష్, ఏపీపీసీ చైర్మన్ వి.వసంత, పాఠశాల సిబ్బంది సుర్జిత్, జీవన్, నరసింహులు, అంగన్వాడి టీచర్స్ తదితరులున్నారు.

## బహిరంగసభ ను విజయవతం చేయాలి పార్టీ శ్రేణులకు పిలుపు

**- ఎమ్మెల్యే నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యే కేఆర్**

**వర్ధన్నపేట జూన్ 30 (ప్రజాజ్యోతి):**
వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శీను బాబు తో , వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ జూలై 4న ఎల్బీ స్టేడియంలో 15వేల మందితో ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన గ్రామస్థాయి నాయకుల చేత నిర్వహించే బహిరంగసభ కు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ప్రతి నియోజకవర్గం నుంచి 500 మందికి తగ్గకుండా బహిరంగ సభను విచ్చేసి విజయవంతం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వర్ధనపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతిక హక్కు ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దగాకోరు, కోవర్టు రాజకీయాలకు ఎర్రబెల్లి దయాకర్ రావు బ్రాండ్ అంబాసిడర్ అని ఆయన అభివర్ణించారు."మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల జోలికి వస్తే ఖబడ్దార్!" అంటూ ఎర్రబెల్లికి హెచ్చరిక జారీ చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలు అవాస్తవం అని, అతని చరిత్ర అందరికీ తెలుసని నాయకులు



అన్నారు. రేషన్ బియ్యం అమ్ముకొని దందాలు చేసిన ఎర్రబెల్లి మాట్లాడటం సిగ్గుచేటు అని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎర్రబెల్లి త్వరలో జైలుకు వెళ్తాడని వారు జోస్యం చెప్పారు. అనుచిత, అవాస్తవ వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ ఎర్రబెల్లి! చూస్తూ ఊరుకోం! అని హెచ్చరించారు. అడుగడుగునా ఊర్లలో అడ్డుకుంటామని, పర్వతగిరి నుంచి తరిమేస్తామని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ వాసులను ఆదుకోండి,తహసీల్దార్ కి వినతి

**శాయంపేట జూన్ 30 ప్రజా జ్యోతి :**
మండలంలోని మైలారం గ్రామంలో ఉండబడిన పెద్ద చెరువు కట్ట మరమ్మత్తు చేయడం మూలంగా చెరువు విస్తీర్ణం తగ్గి ఎస్సీ కాలనీలోకి నీరు చేరడం మూలంగా ఎస్సీ కాలనీ ముంపుకు గురవుతుందని ఎమ్మార్పీఎస్ మరియు బహుజన సంక్షేమ సంఘం బిఎస్ఎస్ ఆధ్వర్యంలో శాయంపేట తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మైలారం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరకిల దేవయ్య మాట్లాడుతూ కట్ట మరమ్మత్తులు చేయడం వల్ల పెద్ద చెరువు యొక్క విస్తీర్ణం తగ్గి ఎస్సీ కాలనీ ముంపుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో పలుమార్లు మా ఎస్సీ కాలనీ ముంపుకు గురైందని దీని మూలంగా ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు బియ్యం మరియు ఇతర వస్తువులు నీట మునిగిపోవడం వల్ల ఆర్థికంగా నష్టపోయి,ఎస్సీ కాలనీ ప్రజలు ఎగువా ప్రాంతాలకు వెళ్లి తల దాచుకోవడం జరిగింది అన్నారు. అలాంటి పరిస్థితుల్లో కూడా ఏ అధికారి కూడా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పుడు మైలారం పెద్ద చెరువు మరమ్మత్తు చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ తగు జాగ్రత్తలు




తీసుకోవాలని అరికెల్ల దేవయ్య కోరారు. ఈ మరమ్మత్తును అదునుగా తీసుకొని చెరువును ఐదు మీటర్ల పొడుగు మట్టి తీసుకొని రైతులు తమ భూమిలో చదును చేసుకున్నారని, ఇలా చేయడం మూలంగా మా ఎస్సీ కాలనీ గ్రామ నివాసులకు ప్రమాదం పొంచి ఉందని మా మనగడకు ముప్పు కలుగుతుందని తాసిల్దార్ కు తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్,హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారేపల్లి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థిని,ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బి ఎస్ ఎస్ డిమాండ్,**




**శాయంపేట జూన్ 30 ప్రజా జ్యోతి:**
పరకాల లోని నర్సక్కపల్లె సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఏకు శ్రీవాణి ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ అన్నారు. ఉదయం టిఫిన్ సమయంలో శ్రీవాణి వాష్ రూమ్ కు వెళ్ళి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం తెలుస్తుందని, ఈ ఆత్మహత్య గల కారణాలు తెలుసుకొని ఆత్మహత్య కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనీవాలని అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాబుద్ధులు నేర్చుకునే సంక్షేమ పాఠశాలలో ఇలా జరగడం బాధాకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకుల పైన ఉందని వాపోయారు. ఈ సమావేశంలో పి శ్రీకాంత్ ఎన్ అనిల్ పాల్గొన్నారు.

## 10 లీటర్ల గుడుంబా పట్టివేత

**శాయంపేట జూన్ 30 ప్రజా జ్యోతి :**
10 లీటర్ల గుడుంబాను పట్టుకున్న పోలీసులు ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట గ్రామం నందు పెట్రోలింగ్ చేస్తుండగా మేరగుత్తుల లక్ష్మి గుడుంబా అమ్ముతున్నదనే నమ్మదగిన సమాచారం మేరకు వారి ఇంటికి వెళ్లి చూడగా గుండుంబా అమ్ముతూ కనిపించడంతో వెంటనే పోలీసు వారు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి 10 లీటర్ల గుడుంబాను స్వాధీన పర్చుకొని సదరు మహిళను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ఉద్యోగ పదవీ విరమణ సందర్బంగా బడి పిల్లలకు బుక్స్ పంపిని

**జడ్పిహెచ్ఎస్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోషల్ పేనాల మొండయ్య**



**టేకుమట్ల జూన్ 30 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామం లో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ పెనాల మొండయ్య ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా విద్యార్థులకు పది వేల రూపాయలు విలువగల రాయల్ అట్లాస్,ప్రైమరీ విద్యార్థులకు కంపాక్స్ బాక్స్ లు,అంగన్వాడి పిల్లలకు స్లేట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు వేణు,వరప్రసాద్,సుధాకర్,సతీష్,సదయ్య,రమేష్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు హరికృష్ణ ,అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## "డజిల్ స్పోర్ట్స్ వేర్ షాపు"..ను ప్రారంభించిన గోపాల నవీన్ రాజు

**వరంగల్,జూన్30(ప్రజాజ్యోతి):**
వరంగల్ చౌరస్తా జే.పి.ఎన్.రోడ్ లో పదహారవ డివిజన్ ధర్మారంకి చెందిన క్రాంతి దినేష్ గార్ల డజిల్ స్పోర్ట్స్ వేర్ నూతన బట్టల షాపు ను సోమవారం రోజున జిల్లా కాంగ్రెస్ నేత గోపాల నవీన్ రాజు చేతులు మీదిగా ప్రారంభించారు. అనంతరం యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్,మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణు,స్థానిక కాంగ్రెస్ నాయకులు సంపత్,సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అక్రమ అరెస్ట్ ను ఖండించిన తాత గణేష్.

**బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 30:**సీతారామ ప్రాజెక్టు నీళ్ళు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఇల్లందు నియోజక వర్గం నుండి చలో పూసుగూడెం నిరసన కార్యక్రమానికి తరలివెళ్లిన ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు సిలివేరి సత్యనారాయణతో కలిసి సీతారామ పంప్ హౌస్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఖమ్మం జిల్లాకు నీళ్లను తరలించకపోయే దౌర్జన్యన్ని నిరసిస్తూ భద్రాది కొత్తగూడెం జిల్లాకు నీళ్లు అందజేయాలనే పుసుగూడెం పంప్ హౌస్ వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండా ప్రధానం చేసే కార్యక్రమాన్ని మధ్యలో అడ్డుకొని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడంపై బయ్యారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ తీవ్రంగా ఖండించారు.



# ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆపాలి, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**-లేబర్ కోడ్ లను రద్దు చేయాలి-జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె**

**-సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

**బయ్యారం జూన్ 30 ప్రజా జ్యోతి:**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆపాలని, అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంతో పాటు కొత్తపేటలో కార్మికుల్లో సమ్మె విజయవంతం కోరుతూ కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లాభాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసేందుకే ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు. యాభై ఏళ్ల గడిచినా ఐసిడిఎస్ ను సంస్థాగతం చేయకుండా పాలకుల దయాదాక్షిణాలపై అంగన్వాడీ ఉద్యోగులు ఆధారపడేలా విధానాలు అవలంభిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకరమైన



లేబర్ కోడ్ ల రద్దు, ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక హక్కుల పరిరక్షణతో పాటు కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, ధరల తగ్గింపుకై బిజెపి, జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఐక్యంగా కదిలి, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, అంగన్వాడీ యూనియన్ మండల నాయకులు కే.సరిత, ఆర్.మల్లికాంబ, సుధారాణి, సరస్వతి, బేబి, స్వాతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల శాంతి దీక్ష.

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి నిర్మల మనోహర్.**

**-కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు అమలు చేయాలి.**

**ఎల్కతుర్తి జూన్ 30 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు శాంతి దీక్ష కార్యక్రమము చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఒక్కరోజు శాంతి దీక్ష చేయడం జరిగింది. ఈ శాంతి దీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి నిర్మల మనోహర్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమం 2001 మొదలై 2014 వరకు కొనసాగి దాదాపు మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క ఆత్మ బలిదానాల వల్లనే తెలంగాణ సాధించుకోవడం జరిగింది. తెలంగాణ వచ్చినాక నీళ్లు నిధులు నియామకాలు విద్య వైద్యం అని చెప్పి పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి కేసీఆర్ గవర్నమెంట్ తెలంగాణ ఉద్యమకారులకు ఉరగబెట్టింది ఏమీ లేదని తేల్చి చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు అందులో ఆరో గ్యారెంటీ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చినటువంటి హామీలు ఇప్పటివరకు ఉద్యమకారుల గురించి కనీసం అసెంబ్లీలో ఉద్యమకారుల గురించి ఒక మాట మాట్లాడినటువంటి ప్రభుత్వం దాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర పిలుపుమేరకు ఎల్కతుర్తి మండలంలోని శాంతియుత దీక్ష అయిపోయింది చేయడం జరిగింది ముఖ్యంగా మా డిమాండ్స్1) 250 గజాల ఇంటి స్థలము,2) జార?ండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారుడికి 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని,3) తెలంగాణ ఉద్యమకారుల



కొరకు పదివేల కోట్లతో ఒక బోర్డు ఏర్పాటు చేయాలని, 4) ఉద్యమకారుల పిల్లలకు విద్యా వైద్యం ఉచితంగా ఇవ్వాలని, 5) రైల్వే, బస్సు పాసులు ఇవ్వాలని ఇవ్వాలని , డిమాండ్ చేస్తున్నాము, ఈ యొక్క మా న్యాయమైన డిమాండ్స్ ను నెరవేర్చని యెడల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారుల సత్తా చూపుతామని డిమాండ్ చేస్తున్నాము, ఈ కార్యక్రమానికి సంఘీభావంగా బీఎస్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుల రాజు ,బీఎస్పీఎస్ సీనియర్ నాయకులు ఎనగందుల శంకర్, బోయిని బాబు, సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్ ,తెలంగాణ భూ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గద్దం రఘు, బీఎస్పీ సీనియర్ నాయకులు కామెర లక్ష్మణ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు ,సిపిఐ నాయకులు తండ మొండయ్య,గద్దం సంజీవ్ , రేణిగుంట్ల,సాంబయ్య, సంఘీభావం తెలిపారు, కార్యక్రమంలో మద్రి శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, మేకల రాజయ్య ,మద్రి అమరేందర్, పుట్ట ప్రతాప్ ,వంగ రమేష్, ముద్ర కోళ్ల శాంతమ్మ, పోతర బోయిన వజ్రమ్మ, పోతర బోయిన విజ్జమ్మ, మేకల భాగ్యమ్మ, చదిరం రాధమ్మ, చదిరం ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**అందజేసిన ఆర్ఎంపి మిత్రులు**

**ఎల్కతుర్తి జూన్ 30 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఇటీవల మా తోటి మిత్రుడు ఆర్ఎంపి వైద్యుడు చిర్ర సుదర్శన్ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారికి మా సంఘం తరపున 5000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడెపు శ్రీ వర్ధన్, బి. సంతోష్, జి. లక్ష్మీనారాయణ, ఎస్ రమేష్, సాతూరి ప్రభాకర్, ఎర్రగొల్ల తిరుపతి, చిర్ర ఉదయ చందర్, ఎర్రగొల్ల సదానందం, శ్రీపతి నరేందర్, ఏ. కృష్ణమూర్తి, కె. సదానందం, జి. రాజు, సిహెచ్ చారి. జి. ప్రశాంత్, కె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**
పెంబర్తి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాల అర్హులైన అభ్యర్థుల నుండి అతిథి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ పోస్టుకు ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో 55 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతో పాటు యుజిసి నెట్ /సెట్/పిహెచ్ డి అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తులు జులై 3వ తేదీ వరకు కళాశాలలో నేరుగా సమర్పించాలని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర వివరాలకు 7013310928, 9441255110ఈ నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి తెలిపారు.

# విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన కన్నం సారయ్య అనే రైతుకు చెందిన రూ.70 వేలు విలువగల దుక్కిటెద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.



బాధిత రైతు కథనం ప్రకారం.. ఉదయం తన ఎద్దులను మేతకు విడిచి పెట్టినట్లుగా తెలిపారు.మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ సపోర్ట్ వైర్ కు విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు కన్నం సారయ్య కన్నీటి పర్యంతం అయ్యాడు.ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తనను ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నాడు.

# ఖర్గే సభను ఘనవంతం చేయండి
# భువనగిరిలో సన్నాహక సమావేశం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 30, (ప్రజా జ్యోతి):**



జులై 4న హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీలు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నూతి సత్యనారాయణ గౌడ్, ఈ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# శివచరణ్ రెడ్డిని సన్మానించిన వైస్ ప్రెసిడెంట్ కోమల



**పరకాల, జూన్ 30,(ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం హంటర్ రోడ్ లోని కేడం ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిని శాలువతో సత్కరించిన యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల జెమిని

# ముల్కనూరు సహకార సంఘం నూతన పాలకవర్గం ఎన్నికలు ఏకగ్రీవం

## అధ్యక్షుడిగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గజ్జి వీరయ్య






**భీమదేవరపల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి , మార్కెటింగ్ సొసైటీకి సంబంధించిన పాలకవర్గ ఎన్నికలు సోమవారం సంఘ ప్రధాన కార్యాలయంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఐదు డైరెక్టర్ స్థానాలకు ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సభ్యులు సమావేశమై అధ్యక్షుడిగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని, ఉపాధ్యక్షుడిగా గజ్జి వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహకార ఎన్నికల అధికారి కోదండరాములు సమక్షంలో నూతన పదవులు స్వీకరించిన అనంతరం వారు సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే. కాశీ విశ్వనాథ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, సంఘంపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా, దీనిని ఒక సామూహిక శక్తిగా అభివృద్ధి దిశగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది అని అన్నారు. సహకార రంగాన్ని మరింత అభివృద్ధి చెందేలా అన్ని వర్గాల సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఎన్నికల నోడల్ అధికారి కోదండ రామ్ ఆధ్వర్యంలోప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ 1987 సంవత్సరం నుండి అధ్యక్ష పదవికి ఎన్నిక అవుతూ వస్తున్నారు. నూతన డైరెక్టర్లుగా అధ్యక్షులుగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తో పాటు కాశిరెడ్డి వసంత, గుర్రాల భాస్కర్ రెడ్డి, బొల్లంపల్లి కుమారస్వామి, గనవేన శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, అంబాల రాములు, ఈర్ల మూగయ్య, బేల కనుకమ్మ, కంది రవిందర్ రెడ్డి, కర్రె మహేందర్, మంద శ్రీనివాస్, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరా రెడ్డి, లతోపాటు సొసైటీ జనరల్ మేనేజర్ మారుపాటి రామ్ రెడ్డి తో పాటు సభ్యులు, ఉద్యోగులు పాల్గొనినారు.

# ధనిక రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్న ఘనత బిఆర్ఎస్ ది

**-ఇందిరమ్మ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వం.**

**-రాయపర్తి లో 14.17 కోట్ల రూపాయలతో గోదామ్ కు శంకుస్థాపన..**

**-రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి, జూన్ 30 ప్రజా జ్యోతిః**

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ%లో కేసీఆర్ దోచుకొని దాచుకున్నారనీ జిల్లా ఇంచార్జీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 14.17 కోట్ల రూపాయలతో నిర్మించిన 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం పనులను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సతేశారదా దేవి,వరంగల్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. దేశంలో ఎక్కడలేని ఇందిరమ్మ విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తీలు కట్టుకుంటూ, మరోవైపు సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పేద కుటుంబం సన్న బియ్యంతో భోజనం చేయాలనే ఉద్యేషంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ మహిళల సౌకర్యం కోసం ఉచిత బస్సు పథకం ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో వడ్డీలేని రుణాలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమా%శీ%డ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, నంగునూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బిజెపి అధ్యక్షుడికి ఆర్థిక శుభాకాంక్షలు

## బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్.



**పరకాల, జూన్ 30,(ప్రజా జ్యోతి):** మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్ రావుబిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా బిజెపి పరకాల పట్టణ శాఖ తరుపున ఆర్థిక శుభాకాంక్షలు తెలిపిన పట్టణ అధ్యక్షుడు గాజులు నిరంజన్. ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ పట్ల మీ నిబద్ధత మరియు అనుభవం పార్టీకి మరింత బలాన్నిస్తూ, అనేకమందికి ప్రేరణ నిచ్చేలా ఉండాలని. మీ బాధ్యతలో బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అన్ని విజయాలు కలగాలని పేర్కొన్నారు.

# ఉద్యమకారులకు శాంతియుత దీక్ష,



**శాయంపేట జూన్ 30 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో సోమవారం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో శాంతియుత దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి ఎన్నం పెల్లి పాపన్న, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య, సిపిఎం జిల్లా నాయకులు అంకేశ్వరపు ఐలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు అరికిల దేవయ్య, మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, జె ఎ సి రాష్ట్ర కార్యదర్శి దామర కొంండ కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి, దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి హనుమకొండ జిల్లా అధ్యక్షులు పాడి శెట్టి గణేష్ ఉపాధ్యక్షులు గిద్దమారి సురేష్ పల్లెబోయిన సారయ్య గిద్దమారి రామన్న పాల్గొని మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షాన ఈ ఉద్యమాన్ని ఉవ్వెత్తున కొనసాగిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 చదరపు గజాల ఇంటి అడుగు స్థలము,జార?ండ్ రాష్ట్రతరహాలో ఇస్తున్నటువంటి 25 వేల పెన్షన్,ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 100 కోట్లతో నిధులు కేటాయింపు,ఇందిరమ్మ ఇండ్లు మరియు రాజీవ్ యువ వికాసం పథకంలో 20 శాతం ఉద్యమకారులకు కేటాయించాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ఎండి రఫీ రాజ్ మహమ్మద్ మదర్ సాహెబ్ మండల కోశాధికారి కానుగుల నాగరాజు మండల నాయకులు మండల గౌరవ సభ్యులు నరసింహ రాములు గంట శ్యాంసుందర్ రెడ్డి తుమ్మ ప్రభాకర్ మేకల శ్రీనివాస్ మామునూరి రాజన్న మారపల్లి సదానందం అడప ప్రభాకర్ కోడెపాక బాబు శాయంపేట టౌన్ ప్రెసిడెంట్ రంగు మహేందర్ జోగి రెడ్డి దూదిపాల రాజిరెడ్డి చిందం ప్రభాకర్ అరికెళ్ల వీరయ్య కర్రు ఆదిరెడ్డి జాలిగపు అశోక్ ఎలమంచి సలేందర్ రెడ్డి తుడుం వెంకటేష్ ఎర్ర తిరుపతిరెడ్డి మనం దేవరాజు నరహరిశెట్టి రామకృష్ణ రాయరాకుల మొగిలి బాసాని నవీన్ కోడిమల సంతోష్ ఓరుగంటి గోపాల్ రెడ్డి పురాణం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్లలో ప్రధానోపాధ్యాయుడు

# శోభన్ రావుకు ఘన సన్మానం

**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**

రామగిరి మండలంలోని కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన తూము శోభన్ రావు పదవి విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శోభన్ రావును గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.